
కాశ్ వారి,
SARMA

# నటీనటులు

| | | |
|---|---|---|
| యశోద | ... | వరలక్ష్మి |
| గోపీ | ... | రామగోపాల్ |
| బాలయ్య | ... | శివరాం |
| డాక్టర్ | ... | రంగస్వామి |
| హెడ్ మాస్టర్ | ... | రామచంద్రరావు |
| లీడర్ | ... | సదాశివరావు |
| దుర్గమ్మ | ... | శేషమాంబ |
| అచ్చి | ... | అన్నపూర్ణదేవి |

---

రాధాకృష్ణమూర్తి, జె. వి. సుబ్బారావు, కె. వి. సుబ్బారావు, రమణారెడ్డి, కుటుంబరావు, సుందరరావు, నరసింహారావు, పెండ్యాల, సత్యం, సత్యనారాయణ

—o—

లీల, కమల, రాజ్యం, రాజేశ్వరి, రాముడు, శాంత-

---

సుధాకర్, చిట్టిబాబు, కుందు, రామకృష్ణ, లక్ష్మణ నాగేశ్వరరావు, రామమూర్తి, శ్యామల, లలిత, ప్రకాశ్

ప్రకాశ్ వారి,

# దీక్ష

## కథాసంగ్రహము

కాకి నలుపు, కాగితం తెలుపు అని మాత్రమే చెప్పగలుగుతాడు పంతులు. పిల్లల భవిష్యత్తంతా తల్లి పెంచటంలో వుంది. లోకోత్తర పురుషులందరూ తల్లి నీడలో తయారైనవాళ్లే.

బాలయ్య, యశోదమ్మ పల్లెటూరి దంపతులు. బాలయ్య మారటితల్లి చనిపోతూ గోపీని యశోదమ్మ చేతుల్లో పెట్టి "వదినవైనా, తల్లివైనా నువ్వేనమ్మా" అన్నది. "భయపడకండత్తయ్యా, గోపీని పెంచి పెద్దవాణ్ణి చేసే భారం నాది." అని హామి యిచ్చింది యశోదమ్మ. నాటినుంచి గోపీ వదిన పోసిన ఉగ్గుపాలతో, పాడిన జోలపాటతో పెరిగి పెద్దవాడయ్యాడు.

గోపీకి పద్నాలుగేళ్లు వచ్చినాయి. ఏళ్ళతోపాటు వూళ్ళో పెద్ద పేరు గడించాడు. గోపీ అంటే అందరికి గుండెల్లో దడే. రౌడీ అని పేరు పొందాడు. పూవూ పిందెగావున్న రామయ్యతోట ధ్వంసం చేసాడని, వెంకయ్య తలమీద బంతి తన్నాడని, స్కూల్లో గోలరేపి మూయించాడని, ఆ దొడ్డి నాశనం చేసాడంటే యీ చెట్టు పాడుచేసాడని, ఒకటే పిర్యాదులు. వూరంతా గోపీమీద కారాలు, మిరియాలు నూరుతున్నారు.

గోపీ ఏంచేసినా అందులో కొంత న్యాయం వుంటుందని యశోదమ్మ నమ్మకం. అన్యాయాన్ని చూచి సహించలేని అతని ఆవేశాన్ని సన్మార్గంలోకి తిప్పితే గోపీ ప్రయోజకుడు అవుతాడని ఆమె ఆశ. వూళ్ళోవాళ్లు తలా ఒక



మాటంటే ఓర్వలేక బాలయ్య "నీ అలుసు చూచుకునే. వాడిట్లా అయ్యాడ"ని, యశోదమ్మమీద మండిపడతాడు. కాని యశోదమ్మమాత్రం గోపీతో "నిచుల్ని శిక్షించటానికని నీచపు పనులు చెస్తే, అంతా నమానమవుతాం నాయనా" అని మందలిస్తునే వుంది.

యశోదమ్మకు సీతారామ లక్ష్మణులు ఇలవేల్పులు. ఏ ఆపదైనా, ఆవేదనైనా వారితో మొర పెట్టుకోవటం ఆమె భక్తి. దొడ్లోవున్న జోడు పనసకాయలు గోపీకి రామలక్ష్మణులు. ఏ నిర్ణయం చేసుకున్నా వాటితో సంప్రదించి చేయటం గోపీకి అలవాటు. చిన్నతనం నుంచి వదిన వాడి లో నూరిపోసిన గురి అది. తనతో అల్లరికివచ్చే స్నేహితులముఠాకు రామదండని పేరు పెట్టుకున్నాడు. వాళ్లందరికి రామలక్ష్మణులమీద అచంచలమైన భక్తి.

యశోద తల్లి దుర్గమ్మ. గయ్యాళి గంప. ఆమె ఇంటికి రావటంతోనే గోపీతో కయ్యం పెట్టుకుంది. స్వంత కొడుకు రమణను చూడకుండ గోపీమీద యశోదమ్మ అనురాగం చూపుతూందని ఆమె వెక్కసపాటు. ఎప్పుడూ గోపీతో గిల్లికజ్జా తెచ్చుకుంటుంది.

గోపీ అల్లరులు బాలయ్యకు సహించరానివై పోతున్నాయి. గోపీ మూలంగా భార్యాభర్తల మధ్య కొంత విఘాతం ఏర్పడుతూంది

ఇలావుండగా ఒకరోజు అవూరి జమీందార్ కొడుకు ఒక బక్కచిక్కిన కుర్రాడిమీద ఎక్కి గుర్రంస్వారీ చేస్తున్నాడు. గోపీ సహించలేక పోయాడు. జమీందారు కొడుకుని కొట్టాల్సి వచ్చింది. దాంతో జమిందారు నిప్పులు తొక్కాడు. బాలయ్యను పొలం నుంచి వెళ్ళగొట్టాడు. ఆ ఆవేదన కొద్దీ బాలయ్య యశోదమ్మమీద చేయి చేసుకున్నాడు. వదిన వంటిమీద దెబ్బ పడటం గోపీ ఓర్చుకోలేదు. "నేనింకేమి చేయను వదిన! రామలక్ష్మణుల సాక్షి" అని వదినకు మాట యిచ్చాడు.

అలుసు చూచుకొని అందరు గోపీని కవ్వించారు. బడినుంచి గెంటేసారు. క్షమించమని అడగబోతే జమీందారు నౌకర్లు, కొరడాతో కొట్టారు. దుర్గమ్మ కూరలో కారంకొట్టి రెచ్చగొట్టాలని చూచింది. రామదండు అల్లరులకు పిలిచింది. రానన్నాడు. రామదండు తుస్సుమంది అని పిల్లలు హేళనచేశారు. ఎందరెన్ని విధాల కాలుదువ్వి కవ్వించి, కయ్యానికి లాగినా వదినకిచ్చిన మాటకోసం సహించి వూరుకున్నాడు.



దుర్గమ్మ ఈమార్పు ఓర్వలేక పోయింది. ఆమె కళ్ళు రామలక్ష్మణులమీద పడ్డాయి. వీరాయిని కోసుకుతమ్మంది. గోపీ అడ్డుపడి దొక్కచించి డోలు కడతానని బడికి వెళ్ళాడు. ఏలాగైతేనేం దుర్గమ్మ రామలక్ష్మణులని తెలియకుండా "కోసుకురారా! నేచెప్తా చిన్నయ్యతో" అనిపించింది యశోదమ్మతో. రామలక్ష్మణులను కోసేసారు. పాపం! యశోదమ్మ అల్లాడిపోయింది. గోపీ బడి నుంచి వురికి వచ్చాడు. రామలక్ష్మణుల మీదపడి ఏడ్చాడు. యశోదమ్మ స్తంభించిపోయింది. "ఎవరు కోసారు వదినా! నా రామలక్ష్మణులను ఎవరు కోసారు" అని ఏడ్చాడు. "నేనే గోపీ" అని తనతప్పును తలమీద వేసుకొంది యశోద. గోపీ వుగ్రుడయ్యాడు. వెర్రి ఆవేశంలో "నీకు నేను ఇచ్చిన మాట పోయింది" అంటూ చెలరేగి వెళ్ళాడు. ఉద్రేకంలో మంచీ చెడూ విచక్షణ లేకుండా రామదండుతో వూరిమీద పడ్డాడు. చేతికందిందల్లా ధ్వంసంచేసాడు.

"కనుగందు మనసు కల్లోల పెట్టకు తండ్రీ," అని ప్రార్థించిందా తల్లి. గోపీకోసం ఎదురు చూస్తూ కూచుంది.

అలసిపోయిన గోపీ యింటికి తిరిగి వచ్చాడు. గయ్యాళి దుర్గమ్మమీద కసికొద్దీ విసిరిన రాయి తప్పి పొరపాటున వదినకు తగిలింది. రక్తం వెల్లవలైంది. గోపీ వణికి పోయాడు. ఇక నిలవలేక పారిపోయాడు.

బాలయ్య ఓర్పు ఇక ఓర్వలేక పోయింది. కుండ బద్దలు కొట్టుకుంటానన్నాడు. యశోదమ్మ అడ్డుపడ్డది. బాలయ్య ఆగలేదు. ఒకయిల్లు రెండైంది. "వాడితో మాట్లాడినా వాడికన్నంపెట్టినా నాచావుకోరినదానవవుతావని" ఒట్టేసుకున్నాడు బాలయ్య.

ఒకరోజు, రెండు రోజులు! అడ్డకట్టిన తడికవతల నుంచే ఆశతో ఎదురు చూస్తున్నాడు గోపీ, వదిన మాట్లాడుతుందేమోనని, క్షమించి చేరదీస్తారేమోనని. కాని లాభంలేదు. ఆ యింట్లో ఆ వూళ్ళో వుంటేనే గుండెలు తరుక్కుపోతున్నాయి. "ఛీ వెధవ వూరు" అని బస్తీకి ప్రయాణమయ్యాడు గోపీ.

ఆస్తి బాగుంటుందని ఆశపడ్డాడు. కాని అక్కడ యింతకన్నా ఘోరాలు చూశాడు. అంతా మోసం, దోపిడి, అన్యాయం! నిరాశచెందాడు. "మనుష్యులంటే వీళ్ళేనా! ప్రపంచమంతా ఇంతేనా" అని ప్రశ్నించుకున్నాడు. పార్కులో కెళ్ళి గాంధీ విగ్రహం ముందు కూలబడి "మహాత్ములు, మహానాయకులు చెప్పారెన్నో చేసేదెవరు." అని నిస్పృహతో చూసాడు. "బాగుపడే రాతేలేదు. బాధపడి లాభంలేద"ని దిగజారాడు. మహాత్ముణ్ణి జాలిగా చూసాడు.

అప్పుడు వినిపించిందొక అశరీరవాక్కు. బాపూజీ నుంచి ఒక దివ్యసందేశం విన్నాడు. వదిన చెప్పిన మాటల్లో సత్యాన్ని గ్రహించాడు. "వదినా! వస్తున్నా" అంటూ పరుగెత్తాడు. కారు క్రిందపడ్డాడు. బలమైన గాయం తగిలింది. ఆస్పత్రికి చేర్చారు.

ఈ వార్తవిని యశోదమ్మ పరుగెత్తుకొచ్చింది. స్పృహ తప్పిన గోపి, స్పృహలోలేని యశోదమ్మ కలుసుకున్నారు.

నాటినుంచి వదిన శిక్షణలో, ఒకే దీక్షతో, చదివాడు. మహాత్ముల జీవిత గాథలన్నీ చదివాడు. వదిన వ్యాఖ్యానాలు విన్నాడు. మంచి, చెడూ నిర్ణయించుకునే తాహతు సంపాయించుకున్నాడు.

ఒకనాడు వూళ్ళో పెద్ద మీటింగ్ జరుగుతూంది. సభలో "ప్రజలు నాయకుల మాటలు శిరసావహించాలి" అన్నాడొక ప్రజానాయకుడు. "కాదు. మీరే ప్రజలమాట వినాలి" అన్నాడు గోపి. సభనుంచి గెంటేసారు గోపిని.

ఆ ప్రజానాయకుడు గుర్తించాడు గోపీలో వున్న గొప్పతనాన్ని. ఇంటికి వెళ్ళి యశోదమ్మ ఎదుటే గోపీతో తర్కించాడు. గోపి నిర్భయంగా వాదించాడు. యశోదమ్మ గోపీని ఆ నాయకుని చేతుల్లోపెట్టి "ఇన్నాళ్ళు నాకు తెలిసిన పిచ్చాపాటి చెప్పాను. ఇక మీ అడుగు జాడల్లో వీడొక దేశసేవకుడైతే చాలు" అన్నది. గోపీని స్వీకరించాడు ఆ నాయకుడు.

అతని తర్ఫీదులో, అతని మార్గదర్శకత్వంలో గోపి గొప్ప ప్రజానాయకుడయ్యాడు.

"సర్దారు గోపాలంకి జై" అన్న ప్రజాభిమానం యశోదమ్మ తన వృద్ధాప్యదశలో విని తన్మయురాలైంది. తల్లి బోధించలేని ధర్మం, సాధించరానిమార్గం లేదు.






కోరస్ :

పసిడి పంటకు జేయనరా।
ఇదె శ్రీదేవిరా। మా బంగారు గనిరా।
ఏలపాటలు పాడుకుంటూ
రేలుపవలు ఎంతో శ్రమతో
పల్లెరైతులు పండించుకొన్న
పసిడి పంటిదిరా— ॥ మా బంగారు గనిరా ॥
ఏపుమీరగ పండిన చేలా
పంపు సొంపుల పయ్యారు మొలక
కాపు పడుచులు కోతలు కోసే।
పసిడి పంటిదిరా— ॥ మా బంగారు గనిరా ॥
పాడి పంటల నోలలాడే
భాగ్యసీమా। భరత భూమికి
కరువు భయమే లేదురా
శాంతి సౌఖ్యము చేకూర్చురా ॥ మా బంగారు ॥ [జంపన]

యశోద :

చిన్ని నాన్నా, చిట్టి నాన్నా!
నన్ను గన్న చిన్న నాన్నా!
నిన్ను గాంచెను భరతమాతా
చరితార్థుడవే। నీవు ॥ చరి ॥
ఈ దేశం యీ కీర్తి నీదే
ఈ భారం కలదయ్యా నీమీదే
పూరూర నీపేరే వినిపించాలోయ్



ఇదుగో జూడే ని హార్టు
ధడక్ ధడక్ మంటుందె
ఓవర్ లవ్‌లో పడిపోయిందె।

తంగమ్మ :- ఓ టక్కరి బావా।
పక్కకి రావోయ్
చక్కని మందేస్తానోయ్
గిలిగింతలు నేపెడతానోయ్
కిల కిల కిల కిల నవ్విస్తానోయ్ ॥ [తోలేట]

## బిచ్చగాడు :

దయే లేద బీదలమీద
విజాలిరాదా ॥ ద ॥
అలో రామచంద్రా అంటె వినేవారెలేరా ॥ ద ॥
తులతూగుతారె భోగాలలోన
ఇందరా బికారీయని తవంతీయరాదా ॥ ద ॥
కడుపు కేమీలేక తొడగ నేదీలేక
రోజు రోజు యీ చావేనా బతుకంటే యిదేనా ॥ ద ॥ [కాపీ]

## మోటా, మంగమ్మ-డ్యూయట్ :-

మోటా : ఏమంటా – ఏమంటా
నీకూ – నాకూ – పెళ్ళంటా।
నువ్వే – నా – పెళ్ళామంటా।
మోటాగారే – మొగుడంటా।
నువ్వొద్దంటే – నేనేమంటా।
మంగమ్మ : ఒద్దంటా!



నాకూ – నీకా – జంటా
రాబోకోయ్ – నావెంటా
వస్తే తింటావరంటా

మోటా : తిటంటా ?
మంగమ్మ : బలేబలే గలేకాలు
గరమ్ – గరమ్ – కాజాలు
ఘుమా – ఘుమా – ఘుమ్కీలు
మోటా : ఆ! ఆ! యివన్నీ నాకొక్కడికేనా ?
మంగమ్మ : నీకేనోయ్ – నీకొక్కడికేనోయ్
మోటా : ఎలాగ తింటం ?
మంగమ్మ : వీపున కొన్ని
కడుపున కొన్ని – నడుమున కొన్ని
తలపై కొన్ని
ఆ చెంపా – యీ చెంపా
తినిపిస్తా – వద్దనిపిస్తా
మోటా : ఆ! బడా బడా। సుబేదార్
హవల్దార్ – డఫేదార్
మోటాదార్ తడాఖాలు చూసుకో
పెళ్ళిచేసుకో
లెఫ్ట్ – రైట్ – లెఫ్ట్ – రైట్ – [తోలేటి]

## కోరస్ :-

అమ్మగారి ఇళ్ళు ధర్మలోగిళ్ళు
అమ్మ మీ యిళ్ళన్ని నల్లగుండాలి
పిల్లపాపలు యింట పెరుగునో తల్లి
కన్నెపడుచులు యింట మెలుగునో తల్లి
పండుగ రోజులు బిచ్చమెయ్యో తల్లి
బిచ్చమేసిన పుణ్యమూరకే పోదమ్మ



వరె వరె వరె వరె
సిరిగల తల్లివే గైరమ్మా



వీరాల తల్లివే గైతమ్మా । మా
మోరీల తల్లివే గైతమ్మా
మా కరువులు తీరాలి గైతమ్మా
ఓహెూ – నీపాల బడితిమో గైతమ్మా
మాపాలి దేవతవు నీవమ్మా ॥ఓ సిరిగల॥

నల్లనితల్లీ భూదేవి, మన పిల్లల నల్లగ సూసింది
పండుగ సేతా మంతాగూడి
నందడిగా జగమంతా నేడు ॥ నల్లని ॥

ఓ! ఎండనక వాననక కష్టించినావే
ఓ! రేయనక, పగలనక శ్రమచేసినావే
తరించావు ।
గడించావు లోకాలు సుఖియించంగా
తరించావు మీసేవ ఫలియించగా ॥ నల్లని ॥

ఓ....కలకలలాడే భాగ్యాలన్నీ
తలిగెగదా నీ
సాయముతోనే కలికే––
మా కాయకష్టాలన్నీ తొలగు నీ చెంతనే
ఓ! జీవిత మధువా! హాయిహాయిగా ॥ – [ప్రయాగ]

గోపీ :-

ఏమౌతుందో ఇంకేమౌతుందో
తల్లివంటి వదినెను చేతులార కొట్టానె ॥ ఏ ॥

రాయితగిలి వెల్లువగా రక్తమే పారిందో
గాయమే మతచినను కలవరిస్తొందేమో ॥ ఏ ॥



తప్పొదినా అనివుంటే అప్పుడె మన్నించేదీ
పిరికి వెధవలా నేను పారిపోయివచ్చానె
ఇంటికెలా పోయేది? వదిన్నెలా చూసేది?
దిక్కు మొక్కు లేక నేనెట్లా బతికేదీ?
[ఆత్రేయ]

నేపథ్యం:

తీయని కథ ఇటే తీరెనా
అయొూ....తీరని యీవ్యథే మిగులునా
ఇన్నాళ్ల మీప్రేమ యీనాటితో
కన్నీటి ధారగా మారెనా ॥ క ॥

తల్లీ! తల్లిలేని లోటుతీర్చి
తనయుని కన్న మిన్నగా పెంచితివి గదమ్మా!
నీ దీవనవృధా ఐపోవునా?
తండ్రీ! ఎందరేమన్నా, ఏ ఆపదైనా,
ఆ తల్లి చల్లని నీడలో తలదాచుకొన్నావు!
ఎడబాసి ఏరీతి మనగలవురా ॥ ఎడ ॥ అయొూ– [ఆత్రేయ]

నేపథ్యం:

పోరా బాబూ పో!
పోయి చూడు యీ లోకం పోకడ ॥ పో ॥

ఆవేశాలను ఆశయాలను
వదిన కోసమై వదులు కొంటివా?
ఆమెకు నీకు ఋణం తీరెగా
తెగించి చూడు తేలేదేమిటో! ॥ పో ॥

ఉన్నవూరు కాదన్నావు
ఊరు విడిచి పోతున్నావు
ఏ ఘనకార్యం సాధిస్తావో
ఏమౌతావో ఎవరి కెరుకరా? ॥ పో ॥



నొరాత నిమాటి అనుకొవాలోయ ॥
పూనరా దీక్షను సేవలు సేయ
భరతజననిపేఠ అంకితమ్ముకారా ॥పూ॥

భారతాంబ దైవమనే మతము మనదిరా ॥పూ॥
నత్యము అహింన యనేప్రతిన మనదిరా ॥ పూ ॥ [శాపీ]

## యశోద, గోపి, రమణా :

శ్రీరామా సీతారామా । కాపాడరావా, కాపాడరావా
రామహరే శ్రీరామహరే
రామహరే తమురామహరే ॥ శ్రీ ॥
భక్తలోకపాలా రామా ।
జాలమేల రావా । కాపాడరావా ॥ రామహరె ॥ శ్రీ ॥

చూపుతోనె మా పాపాలు
రూపుమాసి పోవా । నీ । చూపు ॥
కాపాడరావా ॥ రామ ॥ శ్రీ ॥ —
ప్రేమతోనె లోకాలేలే
స్వామి వీవు కావా
కాపాడరావా ॥ రామ ॥ శ్రీ ॥ — [శాపీ]

## కోరస్ :

పిల్లలు : అదిగో మి పప్పాలుడకవండి
మీ గొప్ప తెలుసులెండి లలాల లాలలల్ల —
సిపాయిలు : అచ్చా ! ఢావో !
పిల్లలు : హెూయ్ హెూయ్ హెూయ్ హెూయ్ ॥
చోటా మోటా సిపాయిలు
భాయి భాయి మనమంతా ॥ ఓ ॥

పల్లెలలో మా పిల్లలతో
హుషారు గుంటే పర్వానై ॥ ఓ ॥



సిపాయిలు : అచ్చా, అచ్చా
ఓ హమే ఖుషీసె ప్యార్ హెూగయా
ఆటలతో పాటలతో హాయిగ వుంటాం
మీ పిల్లలతో పల్లెలలో జల్సాచేస్తాం ॥ ఓ
పిల్లలు : మిల్టరివాలో । పిల్లల జోలికి
పోతే మీ పని గఖీ గుఖీ
సిపాయిలు : యీా పిల్లలతో పోరు పెద్దలకే తారు
మాకేల మీ గోల
సలాము మీకు బాబూ సలాం
పిల్లలు : హెూయ్
లాలలల్ల లాలలల్ల లాలలల్లలా ।
లాలలల్ల లాలలల్ల లాలల్లలా । [ప్రయాగ]

## ఛోటా, రంగమ్మ-డ్యూయట్ :

రంగమ్మ :- ఏమి మగాళ్ళోయ్ మీరేమి మగాళ్లోయ్
కంట బడిన ఆడదాని వెంట బడుదురోయ్ మగాళ్ళు ॥ ఏమి ॥
ఛోటా :- వంక నడకలు వయ్యారి చూపులు,
సీతాకోక చిలక రంగు చీరెల తళతళలు
గుండె పట్టిస్తాయే, లవ్వు పుట్టిస్తాయే,
ఏమి ఫ్రిమేల్స్రోయ్, మీరేమి ఫ్రిమేల్స్రోయ్ ॥ ఏమి ॥
రంగమ్మ :- కన్ను గీటులు, యీాల పాటలు
కలవరింతలు, పలవరింతలు
నందు చూసి సకిలింపులు
మందుకు దొరకని జబ్బులు ॥ ఏమి ॥
ఛోటా :- ఓహెూ చక్కరకేళీ ముక్కరావే
తెలిసిందే నీ వరసా ।
ఉల్టాసీదా పట్టిలేలా



దూరపు కొండలు నునుపేనేమో
దోషంనీలో లేదోఏమో
నీవు నమ్మిన నీతీ న్యాయం
నిజమౌనేమో తెలుసు కుందువు ॥ పో ॥

దేశసేవకై దీక్ష పూనమని
ధీరమాత దీవించెను నాన్న
కాకిని కోకిల చేస్తావో
లోకంలో ఒకడై పోతావో ॥పో॥ [అత్రేయ]

గోపీ :-

మనుషులంటే వీళ్ళేనా
ప్రపంచమంతా యింతేనా।
లేమితొ ఎందరొ యేడుస్తున్నా
కలిమితొ కొందరు కులుకుతువున్నా
దొంగలె దొరలై దోచేస్తున్నా
మామూలనుకొని పోతున్నారే ॥ మ ॥

వేషాలకు విలువిచ్చారు
మోసాలకు తలవంచారు
మాత్సలేమని, మనకెందుకని,
మనసు చంపుకొని పడివున్నారే ॥ మ ॥

మహాత్ములు, మహానాయకులు
చెప్పారెన్నో ! చేసేదెవరు ?
బాగుపడే రాతేలేదా ?
బాధపడీ లాభంలేదా ? మ॥ [అత్రేయ]

---

# టెక్నీషియన్లు

| | | |
|---|---|---|
| డైరెక్షన్ | .... | ప్రకాశరావు |
| రచన : | .... | తాపీ ధర్మారావు, అత్రేయ |
| పాటలు : | .... | తాపీ, అత్రేయ, జంపన, తోలేటి, ప్రయాగ |
| ఫోటోగ్రఫీ : | .... | ఆర్. ఆర్. చంద్రన్ |
| సౌండ్ : | .... | టి. యస్. రంగస్వామి, యస్. రాజగోపాల్ |
| సంగీతం : | .... | పెండ్యాల నాగేశ్వరరావు |
| కళ : | .... | టి. వి. యస్. శర్మ |
| ఎడిటింగు : | .... | యం. వి. రాజన్ |
| నృత్యం : | .... | డి. పి. ఘటక్ |
| మేకప్ : | .... | యస్. మంగయ్యా, భద్రయ్యా |
| స్టిల్సు : | .... | సత్యం |
| దుస్తులు : | .... | బుచ్చిరాజు |
| ప్రొడక్షన్ : | .... | జి. వి. సుబ్బారావు, వెంకటేశ్వరరావు |

## సహాయకులు

| | | |
|---|---|---|
| దర్శకత్వం | .... | తిలక్, రాజన్ |
| ఎడిటింగ్ | .... | రాజన్ |

స్టూడియో : నిర్మాతలు :

స్టార్ కంబైన్సు లిమిటెడ్, ప్రకాశ్ ప్రొడక్షన్స్

"దీక్ష" పాటలను హెచ్.ఎం.వి. గ్రామఫోన్ రికార్డులలో వినండి.

## విడుదలకు తయారుగావున్న చిత్రములు

1. బొంబే టాకీస్‌వారి

రంజన్, దిలీప్‌కుమార్ నటించిన

### మిలాన్

రెహనా, యాకూబ్ నటించిన

### నతీజా

శ్యాం, మున్నావర్ సుల్తానా నటించిన

### "మజ్‌బూర్"

2. నవ్‌యుగ్‌వారి

స్నేహప్రభప్రధాన్, పరేష్ బెనర్జీ నటించిన

### దీన్ రాత్

3. భూమారెడ్డి ప్రొడక్షన్సువారి

శాంతాఆప్టే, సాహూమోదక్, లతామంగేష్కర్ నటించిన

### మందిర్

4. కెంప్‌రాజ్ ప్రొడక్షన్సువారి

యం. వి. రాజమ్మ, కెంప్‌రాజ్ ఉర్సు మొ॥ నటించిన

### రాజా విక్రమ (కన్నడ)

నిరీక్షింపుడు: **గుణసాగరి**

(కన్నడం; తమిళం)

బుకింగు వివరములకు:

**THE KARNATAKA FILMS LTD,**

**3917, Market St, SECUNDERABAD**

BALA PRESS, MADRAS 4